విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా



రోడ్ల విస్తరణకు రెండు కోట్లు: మంత్రి

విశాలాంధ్ర-ముత్తుకూరు: సర్వేపల్లి నియోజకవర్గం పరిధిలోని ముత్తుకూరు, వెంకటాచలం మండలాలకు చెందిన రోడ్లు భవనాల శాఖ రోడ్లు విస్తరిస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముత్తుకూరు మండల కేంద్రంలో ఆరవ రోజు అయిన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ముత్తుకూరు, వెంకటాచలం రోడ్లపై ట్రాఫిక్ పెరిగినందున రోడ్ల విస్తరణకు శ్రీకారం చుట్టేయమన్నారు. కొంతమేర సిమెంట్ రోడ్లు, మరికొన్నిచోట్ల తారు రోడ్లు వేయడం జరుగుతుందని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో పనులు చేసేందుకై 20 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు. సచివా లయాలకు మంజూరు చేసిన నిధులు, తన నిధులతో సమస్యలు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు చెప్పిన మాటలు ప్రజలు వినే పరిస్థితులు లేరని, ఎన్నికల్లో కుప్పంలో సైతం తాను ఓడిపోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పీటిసి సభ్యులు బందెల వెంకట రమణయ్య, సర్పంచ్ లక్ష్మి, నాయకులు కాకుటూర్ లక్ష్మణ్ రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, షేక్ కాజా పాల్గొన్నారు.

తొందర పాటుకు మూడు ప్రాణాలు బలి

- ట్రైన్ ఢీకొని ముగ్గురు దుర్మరణం
- మృతుల్లో ఒకరు మహిళ
- నెల్లూరులో దుర్ఘటన

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: త్వరగా గమ్యాలకు చేరాలని తొందరపాటు ముగ్గురు ప్రాణాలను బలి తీసుకుంది. రైలు ఢీకొని ఒకేసారి ముగ్గురు దుర్మరణం పాలైన సంఘటన నెల్లూరులో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఒకేసారి మూడు ప్రాణాలు గాల్లో కలిసిపోవడంతో నెల్లూరు నగరం కన్నీరు పెట్టింది. ఈ సంఘటన సంబంధించి వివరాలిలా ఉన్నాయి. నెల్లూరు రైల్వే స్టేషన్ లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్టేషన్లో నుంచి బయటకు వెళ్లేందుకు పలు దారులను మూసివేశారు. శనివారం రాత్రి ముగ్గురు త్వరగా గమ్యాలు చేరాలని రైలు పట్టాల పై నడుచుకుంటూ ఆత్మకూరు బస్టాండ్ వైపు వెళ్లారు. అక్కడ రైల్వే ట్రాక్ నుంచి కిందకు దిగేందుకు మెట్లు ఉండడంతో త్వరగా గమ్యాలకు చేరుకోవచ్చని వారి ఉద్దేశం. అయితే విధి వక్రీకరించి అకస్మాత్తు గా వారికి ఎదురుగా ట్రైన్ వచ్చేసింది. ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో రైల్వే ట్రాక్ మలుపు ఉంటుంది. అక్కడ ట్రైన్ వచ్చే విషయం కూడా తెలియదు. ఆ మలుపు వీరికి శాపంలా మారింది. అకస్మాత్తుగా రైలు రావడంతో వీరికి ఎటు వెళ్ళాలో అర్థం కాక తికమక పడ్డారు. క్షణాల్లోనే వీరు ముగ్గురిని రైలు ఢీకొంది. వారిలో మహిళ తలకు గాయమై రైల్వే ట్రాక్ నుంచి కిందకు పడిపోయింది. ఇద్దరు పురుషులు శరీరాల ముక్కలై ట్రాక్ ఇరువైపులా పడిపోయాయి. క్షణాల్లో ముగ్గురు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. శనివారం అర్ధరాత్రి దాటాక కానీ వీరు ఎవరు అనే విషయం గుర్తించలేదు. మృతులను నెల్లూరు నగర వాసులు గాని గుర్తించారు. మృతుల్లో తేనేటి సరస్వతి రావు, గుండు బోయిన పోలయ్య, గుమ్మడి సుగుణ మ్మగా గుర్తించారు. వీరిలో సుగుణమ్మ, పోలయ్య నెల్లూరు నగరంలోని ముత్యాలపాళెం వాసులు కాగా తేనేటి సరస్వతి రావు కృష్ణాజిల్లా నందివాడ మండలం పుట్టగుంట గ్రామస్తు దుగా గుర్తించారు. అయితే సరస్వతి రావు ఎడ్యుకేషన్ కార్య దర్శి గా పనిచేస్తూ నెల్లూరు నగరంలోని కరెంట్ ఆఫీస్ సమీపం లో రిత్విక్ ఎన్ క్లేవ్ లో నివాసం ఉంటున్నట్లు తెలిసింది.

గ్రామీణ ప్రాంత సమస్యపై దృష్టి సారించండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గ్రామీణ ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజలు తెలుపుతున్న సమస్యలే కాక అధికారుల దృష్టికి ప్రజలు తెస్తున్న రెవెన్యూ సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టి కృషి చేయాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గుడిపాడు సచివాలయంలో గత రెండు రోజుల క్రితం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అందుకున్న సమస్యలు, అభివృద్ధి పనులపై రివ్యూ సమావేశం నిర్వహించారు. అంతకు ముందు సచివాలయం వద్ద మొక్క నాటి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రెవెన్యూ సమస్యలు కీలకంగా మారాయని, అధికారులు చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తే అర్జీదారులు ఆనందంగా ఉంటారని తెలిపారు. వీటితో పాటు గ్రామంలో స్థానిక సమస్యలపై అధికారులు దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని, పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. గుడిపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య ఉందని మహిళలు ఆయన దృష్టికి తీసుకురావడంతో వాటర్ ప్లాంట్ ను హరిజనవాడలో ఏర్పాటు చేస్తామని, ఇది తక్షణం అమలు జరిగేలా అధికారులతో మాట్లాడనున్నట్లు ఆయన తెలిపారు. గుడిపాడు గ్రామంలో రైతులు పండించిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాలకు తరలించే ముందు ఆరబోసుకునేందుకు స్థలం కేటాయించాలని స్థానిక రైతులు ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డిని కోరారు. ఎన్నో ఏళ్ల నుండి గ్రామంలో ఉండే ఆరు ఎకరాల స్థలంలో ధాన్యం బోరుసుకుని మార్కెట్ కు తరలించేవారమని, అయితే త్వరలో జరగనున్న భూ పంపిణీలో కొంత మంది భూమిని కేటాయించాలని అధికారు లకు అర్జీలు పెట్టారని, అయితే దీని వల్ల రైతులు నష్టపోతారని ఆయన దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన వెంటనే తహశీల్దారుతో మాట్లాడి ఆ స్థలాన్ని రైతులకు ధాన్యం ఆర బోసుకునేందుకు కేటాయించాలని తెలిపారు. రెవెన్యూ, స్థానిక సమస్యలపై వచ్చిన అర్జీదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా తక్షణం పనులు చేసి పంపాలని ఆయన కోరారు.

తహశీల్దారు కార్యాలయం తరలింపు

విశాలాంధ్ర- నెల్లూరు: కొడవలూరు మండల తహశీల్దార్ కార్యాలయం ను ఇరిగేషన్ కార్యాల యా నికి తరలించారు. తహ శీల్దార్ కార్యా లయం శిథిలావస్థకు చేరుకోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసు కున్నారు. తహశీల్దారుతో పాటుగా ఇద్దరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, దాదాపు 10 మంది విఆర్‌ఓలు, విధులు నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది కంప్యూటర్లను చకచక తరలిస్తున్నారు. పాత ఇరిగేషన్ కార్యాలంలో సంబంధిత అధికారులు తమవిధులు నిర్వహిస్తున్నారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో సైన్స్ క్విజ్ పోటీలు

విశాలాంధ్ర - కావలి : స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో "19వ సంచిక సైన్స్ క్విజ్ పోటీలు" విదార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ బి.సతీష్, కార్యదర్శి డాక్టర్ పి.శ్రీధర్, డాక్టర్ మాధవీలత, క్విజ్ చైర్మన్ డాక్టర్ కె.గంగాధర్ రెడ్డి, కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీరామ్ మనోహర్ బాబు, డాక్టర్ నళినీ పద్మ, తదితర ఐఎంఏ వైద్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయుడు అంజాద్ ఆలీ, తన ప్రాస మాటలతో విద్యార్థులను అలరించి ఉత్తేజపరచిన గణిత ఉపాధ్యాయుడు మహేష్ లను ఈ సందర్భంగా సత్కరించారు.

మాలేపాటిని సన్మానించిన న్యాయవాది రమణయ్య

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: కావలి ని యో జ కవర్గం టిడిపి ఇన్చార్జ్ మాలేపాటి సు బ్బా నాయుడిని నెల్లూరు కు చెందిన యువ న్యాయవాది, హైకోర్టు బార్ అసోసియేషన్ లైఫ్ మెంబర్ ఇర్ల వెంకటరమణయ్య ఆదివారం సన్మానించారు. మాలపాటి సుబ్బానాయుడిని కావలిలో ఇర్ల వెంకట రమణయ్య కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడుతూ ఇర్ల వెంకట రమణయ్య విద్యార్థి దశ నుంచే అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. వెంకట రమణయ్య ను మాలేపాటి అభినందించారు.

పల్టీలు కొట్టి పొలంలోకి దూసుకెళ్లిన ఎంపీపీ కారు

విశాలాంధ్ర - కావలి : మండల ఎంపీపీ అలూరు కొండమ్మ ప్రయాణిస్తున్న కారు ఆదివారం రోడ్డుపై పల్టీలు కొట్టి పొలం లోకి దూసుకెళ్లింది. భర్త తో కలసి కారులో కావలి నుండి చిన్నలాట్రిప్ వెళ్తుండగా కొత్తపల్లి సమీపంలో రోడ్డుపై ఉన్న గుంటను తప్పించబోయి సడన్ బ్రేక్ వేయడంతో కారు పల్టీలు కొట్టి పొలంలోకి దూసుకెళ్లింది. ఎంపీపీ దంపతులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కారు అతివేగంగా వెళ్లడం వల్లనే ప్రమాదం సంభవించిందని స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఎంపీపీ దంపతులను ఫోన్ లో పరామర్శించారు.

డిపో ఆదాయాన్ని కాపాడుకుందాం

- ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్.శ్రీనివాసులు

విశాలాంధ్ర - కావలి : ప్రైవేట్ వాహనాల తాకిడిని తట్టుకోవడం కోసం కావలి బస్టాండ్ ఎదురుగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ప్రతి రోజూ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్ర మంలో కార్మికులు పా ల్గొని ఆర్టీసీ డిపో ఆదా యా న్ని కొల్లగొట్టుతున్న ప్రైవేటు వాహనాలను అడ్డుకుందామని కావలి ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం డిపో మేనేజర్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అన్ని యూనియన్ ప్రతినిధులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూనియన్ నాయకులు యూనియన్ల మధ్య ఉన్న విభేదాలు విస్మరించి ఈ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొని సంస్థ ఆదాయాన్ని పెంచటం కోసం కృషి చేయాలన్నారు. ఆ దిశగా అందరూ ఒకరికొకరు సహకరించుకోవాలని కోరారు. అన్ని యూనియన్ల ప్రతినిధులు వారి వారి సభ్యులతో ఉదయం 05.000 గంటల నుండి 08.00 గంటల వరకు, తిరిగి సాయంత్రం 16.00 గంటల నుంచి 18.00 వరకు కావలి బస్ స్టేషన్ ముందు ప్రైవేటు వాహనాలను, ఆటోలను అడ్డుకొని కావలి ఆర్టీసీ డిపో బస్సు రెవెన్యూను పెంచుటకు కృషి చేయాలన్నారు.

స్థూపం ఆవిష్కరించిన లింగయ్య సతీమణి

విశాలాంధ్ర -కొండాపురం: మండలం కామ్రేడ్ గంటా లింగయ్య సంస్మరణ సభ ఆదివారం మండలంలోని సాయిపేట గ్రామంలో జరిగింది. ఆయన గుర్తుగా సిపిఐ (ఎమ్ఎల్) సూపాన్ని కుటుంబ సభ్యులు గ్రామంలో ఏర్పాటుచేయగా ఆయన సతీమణి గులా అనుసూయమ్మ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో లింగయ్యతో పనిచేసిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సదీర్ఘకాలం ప్రజా ఉద్యమాలలో చురుకైన పాత్ర నిర్వహించే వాడన్నారు. విప్లవకారుడిగా ఆయన చేసిన సేవలను స్మరించుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో అరుణోదయ సంఘం సభ్యులు నాగన్న, సాక్షి, యశేపాల్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై ప్రకాశం విద్యార్థినికి బహుమతి

విశాలాంధ్ర- నెల్లూరు: రాష్ట్ర వ్యాప్తంగా శాసనసభా నియో జ క వర్గాల స్థాయిలో రెవెన్యూ విభాగం నిర్వహించిన ఓటు హక్కు విని యోగంపై వ్యాస రచన, వక్తృత్వ పోటీలలో ప్రకా శం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థి ని తృతీయ స్థానం దక్కిం చుకుంది. శనివారం స్థానిక బాలికల హైస్కూల్లో జరిగిన పోటీలలో ప్రకాశం విద్యార్థిని మూడవ బహుమతికి ఎంపికయింది. విద్య, క్రీడలు, సాంస్కృతిక విభాగాలలో ప్రకాశం విద్యార్థులు సాధిస్తున్న విజ యాలకు జనరల్ నాలెడ్జ్ విభాగంలో కూడా నియోజకవర్గ స్థాయి లో బహుమతి గెలుచుకోవడం హర్షనీయమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలు పొందిన ముగ్గురిని ఈనెల 23న జిల్లా రెవిన్యూ విభాగంలో జిల్లా స్థాయి పోటీలకు ఆహ్వానించారు .నెల్లూరు జిల్లాలోని అన్ని నియో జకవర్గాల నుండి ఎంపికైన వారి నుండి ముగ్గురిని ఎంపిక చేసి జిల్లాస్థాయి బహుమతులను కలెక్టర్ ద్వారా అందజేస్తారని స్థానిక రెవెన్యూ అధికారులు వెల్లడించారు.

జగనన్న ప్రభుత్వానికి ప్రజల్లో పెరిగిన ఆదరణ: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- బిట్రగుంట: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో వైసీపీ ప్రభుత్వానికి ప్రజల్లో ఆదరణ పెరిగిందని ఏ ఇంటికి తాము వెళ్లినా మనస్ఫూర్తిగా ఆదరిస్తున్నారని కావలి శాసన సభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదివారం తాళ్లూరులో అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం లో భాగంగా ఆదివారం 83వ రోజు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు జగనన్న అందించిన సంక్షేమ పథకాల పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. తాళ్లూరు గ్రామంలో రోడ్ల పరిస్థితి కొంత ఇబ్బంది కరంగా ఉందని వాటిని అభివృద్ధి చేసేందుకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వైసీపీ కన్వీనర్ వీరరఘు , తూపిలి పెంచలయ్య, తాళ్లూరు మాల్యాద్రి, ఉప్పాల మాచర్ల, మేకల శ్రీనివాసులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జనసేన క్యాలండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాపూరు: జనసేన క్యాలండర్ ఆవిష్క రించిన జనసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరు వేంకటేశ్వర్లు, రాపూరు మండల కేం ద్రం మండల జనసేన అధ్యక్షుడు పొట్టేళ్ల పెంచలస్వామి ఆధ్వర్యంలో జనసేన క్యాలెండర్ ఆ విష్కరణ ప్రధాన కార్యదర్శి గూడూరు వేంకటేశ్వర్లుతో మండల నాయకులతో ఆవిష్కరించారని రాపూరు అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 20- 23 సంవత్సరం అయిన రాష్ట్ర మోసపూరిత వైసిపి నాయకు లు మేల్కొవాలనీ వాళ్ళకి దేవుడు బుద్ధి కుశలతను, మంచి మర్యాద ను పెంచాలని కోరారు. రాష్ట్ర ద్రోహి జగన్ రెడ్డి ప్రభుత్వానికి మంగళంపాడే రోజూ ఆసన్న మయిందని, జన ప్రభుత్వం పవనన్న ప్రభుత్వం అధికారం లోకి వస్తుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లా రు జిల్లా కార్యదర్శి చామండి రాధమ్మ , రాపూరు వీర మహిళ కొండా పురం కస్తూరి , బట్టు పెంచలయ్య , మేకల వేమయ్య, మల్లేశ్వర్ , నివాస్ , యునస్, మండల జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని 54 డివిజన్ వెంకటేశ్వరపురంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా టిడిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నేత జహీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఆదివారం కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సతీమణి కోటంరెడ్డి సంధ్యమ్మ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యువతలో క్రీడా నైపుణ్యాన్ని మరింత పెంపొందించేందుకు ఆటల పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో ఆరోగ్యం, మానసికోల్లాసం పెంపొందుతుందన్నారు. క్రీడల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు విజేతలకు తన అభినందనలు తెలియజేశారు. మాజీ కార్పొరేటర్ జహీర్ మాట్లాడుతూ టిడిపి నేత కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సహకారంతో ఈ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను కోటంరెడ్డి సంధమ్మ అంద జేశారు. ఈ కార్యక్రమంలో కపీర్ శ్రీనివాసు లు, బాలాజీ, మైనుద్దీన్ క్లస్టర్ ఇంచార్జ్, సత్య నాగేశ్వరరావు, కపిర శ్రీనివాసులు, కుమారపు బాలాజీ, ప్రశాంత్, పుట్ట అజయ్ కుమార్ రెడ్డి, మొయినుద్దీన్, కమ్మ కళ్యాణి, రేవతి, మానస , స్థానికులు షమీం ఖాదర్బాషా బాబు షాహిద్, ఆర్గనైజర్స్ వాసు, మౌళి అబ్బాస్ పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో లైబ్రరీ ప్రారంభం

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాథరావుపేట సీఐటీ యూ కార్యాలయం లో ఆదివారం డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో లైబ్రరీని డాక్టర్ రామ చంద్రారెడ్డి ప్రజావైద్యశాల సీనియర్ వైద్యులు ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎంవి రమణయ్య ప్రారం భించారు. గ్రామీణ ప్రాంతా లలోని నిరుద్యోగ యువత ప్రభుత్వ ప్రైవేటు, రంగాలలో ఉద్యోగ అవకాశాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ఆర్థిక పరిస్థితులు అను కూలించక ఎన్నో అవకాశాలు కోల్పోతున్నారని అలాంటి వారిలో ఆత్మస్థైర్యం నింపి వారిలో విద్యానైపుణ్యం పెంపొం దించేందుకు అవసరమైన పుస్తకా లను ఏర్పాటు చేయడం అభినం దనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు తుమ్మల వెంకయ్య, చల్లన రహరి, తాళ్లూరు మాల్యాద్రిలతోపాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ వేదవతి , డాక్టర్ ఆనంద సాగర్, శ్రీహరిబాబు, చిలకపాటి వెంకయ్య పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికార చైతన్య యాత్ర జయప్రదం చేయాలి: బిఎస్‌పి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీ సమావేశం నెల్లూరు హాస్పిటల్‌లోని సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు క్రాకుటూరి పుష్పాంజలి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానకి ప్రసాద్ విచ్చేశారు. ఈ సమావేశంలో ఈనెల 26న రిపబ్లిక్ డే రోజున బహుజన రాజ్యాధికార చైతన్య యాత్ర రాష్ట్ర అధ్యక్షులు బి. పరంజ్యోతి నాయకత్వంలో పాడేరులో నియోజక వర్గంలో ప్రారంభమై 100 కార్లతో రాష్ట్ర కమిటీ మొత్తం ఫిబ్రవరి 11న నెల్లూరు జిల్లా కావలి పట్టణంలోకి ప్రవేశిస్తుందని, ఈ యాత్రకు జిల్లాలోని బహుజనులందరూ విచ్చేసి స్వాగతం పలికి తదనంతరం నెల్లూరు రూరల్ మండలం కోడూరుపాడులో ప్రపంచ మేధావి డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షుల వారి చేతుల మీదుగా జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని కూడా జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానకి ప్రసాద్ జిల్లా అధ్యక్షులు పుష్పాంజలు జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అన్నీ నియోజక వర్గాల నాయకులు పాల్గొన్నారు.

బాలకృష్ణారెడ్డి నగర్ ప్రజల సమస్యలు ఎమ్మెల్యేకి పట్టవా?: టిడిపి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని బాలకృష్ణారెడ్డి నగర్ ప్రజల సమస్యలు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి పట్టవా? అని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి మాలేపాటి సుబ్బా నాయుడు ప్రశ్నించారు. ఆదివారం పట్టణంలోని 16వ వార్డు బాలకృష్ణారెడ్డి నగర్ నందు ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంచే సమయంలో అక్కడి రోడ్లను, డ్రైనేజీలను, దోమల సమస్యలను తెలుసుకున్న మాలేపాటి ప్రజలు అక్కడ నివాసం ఎలా ఉంటున్నారని, మున్సిపల్ అధికారులకు బాలకృష్ణారెడ్డి నగర్ ప్రజలు ఉంటున్న దారుణ పరిస్థితి తెలీదా అని ప్రశ్నించారు. దోచుకోవడం, దాచుకోవడం తప్ప కావలి పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చేసిందేమీ లేదని మండిపడ్డారు. అక్కడ నివాసం ఉంటున్న ప్రజలతో మాట్లాడి వారి అవస్థలను విన్నారు. జగన్ ప్రభుత్వానికి పరాకాష్టగా ఈ రోడ్లు ఉన్నాయని, వైసిపి అధికారంలోకి వచ్చాక బాలకృష్ణారెడ్డినగర్ కు ఒక్కసారి అయినా అధికారులు వచ్చారా ?అని ప్రశ్నించారు. త్వరలోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందని, ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయని వారు తెలిపారు. రాష్ట్రానికి పట్టిన ఖర్మ పోవాలంటే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంని ఆదరించి, ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ని గెలిపించుకోవాలని మాలేపాటి సుబ్బానాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ మన్నవ రవిచంద్ర, మున్సిపల్ మాజీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కుందుర్తి కిరణ్ కుమార్, రాష్ట్ర బీసీ సాధికారిక సమితి సభ్యులు కావేటి చిన్నకోటయ్య, కమ్మిశెట్టి రమణయ్య, వార్డు ముఖ్య నాయకులు ఇగుటూరు మాల్యాద్రి, మంచాల ప్రసాద్, పోతుగంటి శ్రీకాంత్, వెంకటేశ్వర్లు నాయుడు, అమర జ్యోతి, శ్రీదేవి, గొట్టిపాటి కొండపనాయుడు, నలమోతు శ్రీనివాసులు, పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు పసుపులేటి చంద్రశేఖర్, కోసూరు సురేష్, షేక్ బాబ్జి, షేక్ కాలేషా, అద్దంకి వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి రమణయ్య, మౌలాలి, కమ్మిశెట్టి వెంకట్రావు, గొట్టిపాటి రాము, పటాన్ అమీర్ ఖాన్, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దర్గా అడ్డగోలుగా నిర్మాణం

- టిడిపి మైనార్టీ నాయకుల ఆరోపణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బారాషాహీద్ దర్గాలో అడ్డగోలు నిర్మాణాలకు వ్యతి రేకంగా టిడిపి నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి, సాబీర్ ఖాన్ రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి హయాద్ బాబా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఒక పెద్దా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నగర మేయర్ అబ్దుల్ అజీజ్ ఇంచుమించు 10 కోట్ల మీద అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, అందులో భాగంగా త్వరగతిన పూర్తి చేసిన కార్యక్రమాలు స్వర్ణాల చెరువులో ఘాటు నిర్మించడం, 300 వందల పర్మినెంట్ టాయిలెట్లు బయట రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికుల కోసం ముసాఫిర్ ఖానా రోడ్లు లైట్లు, అభివృద్ధి చేశారన్నారు. దర్గా పరిసర ప్రాంతంలో జరిగిన అభివృద్ధి మొత్తం అప్పటి మేయర్ గా ఉన్న అబ్దుల్ అజీజ్ చేసినవే కానీ ఈ ప్రభుత్వంలో అభివృద్ధి అని ప్రచారాలకు పరిమితమైందే తప్ప ఎక్కడ కూడా అభివృద్ధి కార్యక్రమం కనిపించడం లేదున్నారు. పైగా రాను రాను బారా షహీద్ దర్గాలో భక్తుల తాకిడి ఎక్కువ అవుతున్నందున స్థలం తక్కువ ఉన్నందున ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని, గత ప్రభుత్వంలో బారా షహీద్ దర్గా రాబోయే 30 సంవత్సరాలకు పని కొచ్చే విధంగా ఒక బ్లూ ప్రింట్ అప్పటి మేయర్ అబ్దుల్ అజీజ్ ఒక నమూనా నగర పాలక సంస్థ కార్యాలయంలో ఇప్పటికైనా ఉంది దాని కనుగుణంగానే నిర్మాణాలు చేయాలి గాని అడ్డగోలు నిర్మాణం చేయడం మంచిది కాదు అని అన్నారూ అనేక అవసరాలు ఈ బారా షహీద్ దర్గా లో ఉన్నప్పటికీ ఇప్పటికిప్పుడే రూములు ఎవరికి ఎవరికి తోచిపెట్టడానికో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి గారు ఏ అనుచరుడికి జేబు నింపడం కొరకు ఈ నిర్మాణం చేపడుతున్నారు అని అన్నారు కావాలంటే బారా షహీద్ దర్గాలో సెక్యూరిటీ కొరత ఉన్నది పారిశుద్ధిగా సమస్య ఉన్నది స్వర్ణాల చెరువు ఘాట్లో మనుషులు తిరిగే పరిస్థితి లేకుంటే ఉంటే మసీదు నిర్మాణం వదిలి రూములు కట్టడంతో అర్థమవుతుంది ముస్లిం మైనార్టీల పట్ల మీకు ఉన్నటువంటి చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కనపర్తి గంగాధర్ ఆశిక్ అలీ ఖాన్ అస్లాం రసూల్ సత్తార్ అఫ్జల్ రబ్బాని ఇమ్రాన్ సుభాని బషీర్ సుబ్రహ్మణ్యం శేషు ప్రసాద్ సల్మాన్ ఇలియాజ్ మున్నాఫ్ జహీర్ ఇమ్రాన్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- కోవూరు: యువ నేత టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదినంను పునస్కరించుకొని కోవూరు లో ఆంజనేయస్వామి ఆలయం వద్ద నేడు పూజలు, అనంతరం టీడీపీ కార్యాలయంలో కేక్ కట్టింగ్ లను కోవూరు టీడీపీ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందని మండలం టీడీపీ అధ్యక్షులు ఇంతా మల్లా రెడ్డి పేర్కొన్నారు. తప్పక అందరు హాజరు కావాలని కోరారు.

టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర- నెల్లూరు: కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కందుకూరు పట్టణంలోని 32వ వార్డు సాయి నగర్ లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనసభ్యులు దివి శివరాం, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామామల్లేశ్వరరావు, ఇతర నాయకులుప్రతి ఇంటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. దివిశివరాం మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన, పతాక స్థాయికి చేరిందని, కోర్టులు ప్రతిరోజు మొట్టికాయలు వేస్తున్నా జగన్ రెడ్డి వైఖరిలో మార్పు రావడం లేదన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడమే గాక, ప్రతిపక్షాలపై దాడులు చేయించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని విమర్శించారు. ఇంత దుర్మార్గపు ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదని, ఒక్క ఛాన్స్ ఎందుకు ఇచ్చామా అని ప్రజలు బాధపడని రోజే లేదన్నారు. వైసిపి ప్రభుత్వం పై వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందని, ఈసారి తెలుగుదేశం పార్టీకి విజయడంకా మోగించడం ఖాయమని శివరాం అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్ని వర్గాల ప్రజలను సంతృప్తి పరిచేలా పరిపాలన సాగించారని, అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను కూడా సమానంగా అమలు చేశారని గుర్తు చేశారు. ప్రజలు వైసిపి మాయ మాటలు నమ్మొద్దని, మరోసారి వారికి ఛాన్స్ ఇవ్వకుండా రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. అనంతరం వార్డులో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను స్థానికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు ముప్పవరపు వేణు, వార్డు నాయకులు గుండా వెంకట్రావు, గొల్లప్రోలు కొండలు, వీరా రాంబాబు, కిరణ్, బత్తిన చైతన్య, అత్తింటి శివ, సాయి, కోటేశ్వరరావు, కొమరా రమణయ్య, మాదాల మాల్యాద్రి, చుంచు వేణు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు దివి సౌభాగ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల వెంకట సుబ్బారావు, నెల్లూరు పార్లమెంటు మహిళా కార్యదర్శి బత్తిన ఆదెమ్మ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- నెల్లూరు: రైతులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందచేసి వారి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం బట్టేపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ఆయన ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతులకు అభ్యున్నతికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, అందుకోసమే ఇలాంటి భవనాలు ప్రారంభించి వారికి అవసరమైన వ్యవసాయ ఉత్పత్తులను అందించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. నగదు అవసరమైన రైతులు తమ బంగారం తాకట్టు పెట్టుకుని రుణాలు పొందేందుకు స్ట్రాంగ్ రూం ఏర్పాటు చేయడం వల్ల వారికి అవసరమైన నగదు అందుబాటులోకి వచ్చి వారు మరింత అభివృద్ధిలోకి వస్తారని పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్షల కోట్ల అభివృద్ధి చేస్తున్నారని, నియోజకవర్గంలో అభివృద్ధిని కాంక్షించి అవస రమైన పనులు చేసేందుకు ఈ ఏడీఎఫ్ ద్వారా ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. పారిశ్రా మికంగా అత్యున్నతస్థాయిలో ఉండి నియోజకవర్గంలోని తమ గ్రామాలపై మమకారం ఉన్న వారందరిని తమ ఏడీఎఫ్ ద్వారా భాగస్వాము లను చేసి గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బట్టేపాడు గ్రామంలో నిర్మాణంలో ఉన్న సచివాలయం, రైతు భరోసా కేంద్రం నిర్మాణాలను పరిశీలించి అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలు సూచనలు అందచేశారు. ఈ సందర్భంగా పలువురు నల్లపరెడ్డిపల్లి గ్రామస్తులు 57 మందికి తమకు జగనన్న లే అవుట్లలో గృహాలు మంజూరు చేసి ఉన్నారని, నిర్మాణాలు చేసుకోక పోవడంతో వాటిని రద్దు చేసినట్లు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే గృహ నిర్మాణ శాఖ అధికారులతో మాట్లాడారు. సమస్యను పరిష్కరించి గ్రామస్తులకు తెలియచేయాలని ఆదేశించారు.

ఎమ్మెల్సీ ప్రచారంలో టీడీపీ జిల్లా లీగల్ సెల్ ప్రతినిధి అంకయ్యచౌదరి

విశాలాంధ్ర- కొండాపురం: మండలంలోని సాయిపేట గ్రామంలో టీడీపీ తూర్పురాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా లీగల్ సెల్ ప్రతినిధి మప్పిన అంకయ్య చౌదరి కోరారు. ఆదివారం సాయిపేట గ్రామంలో తెలుగుదేశం ఆ పార్టీ నాయకులతో కలసి ప్రచా రాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న పట్టభద్రులు,ఎన్నికలలో పట్టభద్రులు ఓటర్లు తమ మొదటి ప్రాధాన్యత ఓటును కంచర్ల శ్రీకాంతు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఆపార్టీ జిల్లా లీగల్ సెల్ సభ్యులు దామా ప్రభాకర్ గొట్టిపాటి మునేరము, టీడీపీ నాయకులు చెరుకూరు వెంకటాద్రి. వల్లూరు వెంకటేశ్వ ర్లు గంటా వెంకటేశ్వర్లు, చాగంటి క్రిష్ణ పాల్గొ న్నారు.

దేశానికి రోల్ మోడల్ ముఖ్యమంత్రి జగనన్న: ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పారిశ్రామిక వేత్తగా దేశంలో అనేక రాష్ట్రాల్లో పర్యటించిన తనకు ఎక్కడ ఏ ముఖ్యమంత్రి అందించలేని స్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదలకు సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తున్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన సంగంలో జాతిపిత మహాత్మా గాంధీ, శ్రీ పొట్టి శ్రీరాముల విగ్రహాలను నుడా చైర్మన్ ముక్కాల ద్వారక నాథ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్యులతో కలసి ఎమ్మెల్యే విగ్రహావిష్కరణ చేశారు. అంతకు ముందు మండల కేంద్రమైన సంగంకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి చేరుకున్న సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ఎన్నో పోరాటాలు చేసి మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేందుకు కష్టపడిన మహోన్నత వ్యక్తి మన మహాత్ముడు గాంధీజి అని అన్నారు. ఆయన స్ఫూర్తితోనే నేడు అని గ్రామ స్వరాజ్యం, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. తెలుగు వారి కోసం ప్రత్యేకంగా ఓ రాష్ట్రం ఉండాలని పాటుపడిన మహోన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని, ఈ విగ్రహావిష్కరణ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కలవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. వారిద్దరి ఆశయ సాధన కోసం అందరూ వారి బాటలో నడవాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమం పథకాల కోసం లక్షల కోట్లు ఖర్చు చేస్తూ ప్రజలకు అందచేస్తున్నారని, ప్రజలకు అందచేసే సంక్షేమ పథకాలు కూడా అభివృద్ధి కోస మేనన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి కోసం చేస్తున్న ప్రయత్నాలు భావి తరాల వారికి ఉపయోగకరంగా మారుతాయని, భవిష్యత్తును ఆలోచించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. తాను రాజకీయంగా కొత్తగా వచ్చి ఆరు నెలల కాలంలో నియోజక వర్గ పర్యటన సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి పూర్తిగా తెలుసు కుంటున్నానని, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో అన్ని సమస్యలు పరిష్కరించుకుని ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటామని పేర్కొన్నారు.

టిడిపి నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి: వైసీపీ

విశాలాంధ్ర- కోవూరు: పాటూరు గ్రామం లో టీడీపీ కి చెందిన ప్రసాద్ మాట్లాడిన తీరు మార్చుకోవాలని వైసిపి నాయకులు, మండలం వైసిపి అధికార ప్రతినిధి వంగవరపు మధుసూదన్ రెడ్డి హెచ్చ రించారు. శనివారం పాటూరు గ్రామం లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో మాట్లాడారు. పాటూరు 6వార్డు మెంబర్ ప్రసాద్ వైసిపి బీసీ సెల్ అధ్యక్షులు మల్లి కార్జున్ ను బతుకులు గురించి మాట్లాడం, సరి అయిన విధానం కాదని, ఉన్నత చదువుకున్న మల్లిని మాట్లాడం పట్ల, ప్రసాద్ కు గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ విజయ సేనరెడ్డి, వైసిపి నాయకులు బైనా సురేంద్ర, శ్రీధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకటరమణయ్య, ఆధిపరెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ సేవాదల్ ను మరింత బలోపేతం చేద్దాం

- వైసిపి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:సేవా కార్యక్రమాలే లక్ష్యంగా వైసీపీ సేవాదల్ ను మరింత బలోపేతం చేస్తామని వైసిపి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రకటించారు. ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ చినిమల్లి వెంకట రాయుడు ఆధ్వర్యంలో ఆదివారం భీమవరంలో జరిగిన సేవా దళ్ రీజనల్ కో-ఆర్డినేటర్ల సమావేశానికి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి వైసీపీ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో వైసీపీకి అనుబంధంగా సేవా దళ్ ను గ్రామస్థాయి నుంచి నిర్మాణం చేస్తామన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని విధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ప్రతి ఇంటి గడపకు తీసుకువెళ్లి జగనన్నతోనే మన భవిష్యత్తు అని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని గిరిధర్ రెడ్డి పిలుపు నిచ్చారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీనినిలబెట్టుకుంటూ కులం, మతం, ప్రాంతం భేదం చూడకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. విపత్తుల సమయంలో సేవాదళ్ కార్యకర్తలు క్రియాశీలకంగా పాల్గొనేలా రక్తదాన శిబిరాలు, వివిధ సేవా కార్యక్రమాల్లో సేవాదళ్ నేతలు, కార్యకర్తలను తీర్చిదిద్దుతామన్నారు. ఈ సమావేశంలో పెద్ద ఎత్తున సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత చేరిక మార్పునకు నాంది: జనసేన

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: యువత జనసేన లోకి చేరడం గొప్ప మార్పునకు నాంది అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనక్రాంత్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మున్వర్ ఆధ్వర్యంలో మా బాషా సహకారంతో సుమారు 100 మంది యువకులు ఆదివారం జనసేన కండువాలు కప్పుకున్నారు. జిల్లా జనసేన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మనక్రాంత్ రెడ్డి, నగర అధ్యక్షుడు దుగ్గి సెట్టి విజయ్ బాబు సాదరంగా ఆహ్వానించి వారికి పార్టీ కండువాలు కప్పారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి మనుక్రాంత్ మాట్లాడుతూ అనేక మంది యువకులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులు అయి జనసేన లోకి చేరటం ఒక గొప్ప మార్పుకి ప్రారంభం అని అన్నారు .రాబోయే రోజుల్లో జనసేన నెల్లూరు నగరం లో గడప గడపకి జనసేన కార్యక్రమం ప్రారంభించబోతోందని తెలిపారు. వైసీపీ పాలనలో ప్రజలు అనుభవిస్తున్న కష్టాలను ప్రతి గడపకి తెలిసేలా జనసేన ముందుకువెళ్తుందని వై ఎస్ జగన్ ముఖ్యమంత్రి అయినా దగ్గర నుంచి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తీవ్ర కష్టాలు ఎదురుకుంటున్నారని తమ ఆవేదన వ్యక్త పరిచారు. ప్రజలు పనులు దొరక్క బతుకు భారం అయి రాష్ట్రాన్ని వదిలి వలస వెళ్తున్నారన్నారు. నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు మాట్లాడుతూ వివేకానంద జయంతి సందర్భంగా రణస్థలంలో జరిగిన యువశక్తి సభకు ఆకర్షితులు అయి యువకులు పార్టీ లో చేరటం ఆనందంగా వుందన్నారు. త్వరలో నగరంలో జిల్లాలోఎంతో మంది నాయకులూ కూడా ఇతర పార్టీలో నుంచి జనసేన లోకి వస్తారన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు , జిల్లా ప్రధాన కార్యదర్శి మున్వార్ , జిల్లా నాయకులూ అల్తాఫ్ , శ్రీధర్ , మాబాషా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఏపీ ఎస్ఎల్‌పిఆర్‌బి నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల తనిఖీలో భాగంగా ఎస్.పి. విజయ రావు డికెడబ్ల్యు, విఆర్‌పిజి కళాశాల,గీతాంజలి, క్యూబా కళాశాలలను సందర్శించి పరీక్షలు జరుగుతున్న విధానంను పరిశీలించిన ఎస్పి పరీక్ష కేంద్రాల వద్ద తీసుకున్న భద్రత చర్యలు, అనుసరించవలసిన నిబంధనలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్144 సిఆర్పిసి. అమలులో ఉంటున్నందున, ఎవరూ గుంపులుగా ఉండకూడదన్నారు. అధికారులకు వారికి కేటాయించిన విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రవేశ ద్వారం వద్ద ఉన్న సిబ్బంది అభ్యర్థుల తల్లి దండ్రులు, బంధువులు, మీడియా ప్రతి నిధులతో సహా ఇతరులను పరీక్షా కేంద్రం లోకి అనుమతించ కూడదన్నారు. పరీక్షా కేంద్రానికి కేటాయించిన అభ్యర్థు లు సిబ్బందిని వారి హాల్ టిక్కెట్లు, ఐడి కార్డులను సరిచూసుకున్న తర్వాత మాత్రమే అనుమతించాలన్నారు. పరీక్ష పూర్తయ్యే వరకు అంటే మధ్యాహ్నం 1గంట వరకు అభ్యర్థు లెవరూ పరీక్షా కేంద్రం నుండి బయటకు వెళ్లడానికి అనుమ తించకూడదని ఆదేశించారు. చీఫ్ సూపరింటెండెంటుతో సహా పరీక్షా కేంద్రం లోపల ఇతర వ్యక్తులు లేరని నిర్ధారించుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి వెళ్లే ఇతర గేట్లను మూసివేయాలని, ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ఉండేలా సంబంధిత పోలీసు అధికారులకు తగు సూచనలు చేశారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడంతో సిబ్బంది, అధికారులను ఎస్పి అభినందించారు.

తల్లిదండ్రుల మందలించారని ఇంటి నుండి అలిగి వెళ్లిన యువకుడు

విశాలాంధ్ర- లింగసముద్రం : మండల పరిధిలోని చినపవని గ్రామానికి చెందిన గౌతమ్ కుమార్ అనే యువకుడు కందుకూరు బిఆర్ ఆక్స్ఫర్డ్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతూ సంక్రాంతి సెలవులు ఇంటికి వచ్చిన గౌతం కుమార్ తల్లిదండ్రులు మందలించారని ఇంట్లో నుండి వెళ్లిపోయిన సంఘటన శనివారం రాత్రి 11 గంటలకు సమయంలో చోటు చేసుకుంది. ఈ తెలుసుకున్న మేనమామ పారా కొండప నాయుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు నందుకున్న ఎస్ఐ ఆవులు వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు వస్తున్నట్లు ఆయన తెలిపారు.

అటవీ ప్రాంతం నుండి గ్రావెల్

గ్రావిల్ మాఫియాను అరికట్టే దెవరు?

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం రాపూరు లో మళ్లీ మొదలైన గ్రావెల్ మాఫియాను ఆరికట్టేదెవరు? మమ్మల్ని అడ్డగిచ్చే దేవరని యథేచ్ఛగా ఆటవీ ప్రాంతం నుండి రవాణా రాపూరు అటవీ శాఖ నుండి తరలి పోతున్న భూమి బంగారం తరచూ జరుగు తున్నా పట్టించుకోని మండల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు మండల అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా నిదురలేచి అధికారులు స్పందించాల ని, ప్రజలు కోరుతున్నారు.

యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ ఇవ్వాలి

- రద్దుచేసిన పథకాలను పునరుద్దరించాలి
- యానాదుల సంక్షేమ సంఘం డిమాండు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరులోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్లో ఎపి యానాదుల సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా మహాసభ జరిగింది. ఈ సభకు నెల్లూరు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిఎం జగన్ ప్రతిపక్ష నేతగా హామీ ఇచ్చిన మేరకు యానాదులకు ఎమ్మెల్సీ, ప్రత్యేక కార్పొరేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. యానాది కాలనీల్లో యానాదుల సమస్యలను తెలుసుకునేందుకు త్వరలో గిరిజన కాలనీల సందర్శన కార్యక్రమం నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ మేకల శ్రీనివాస చక్రవర్తి, రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యందేటి వెంకటసుబ్బయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మాకాని వెంకటేశ్వర్లు, కోశాధికారి ఆవులమడుగు కళావతి, అధికార ప్రతినిధి బాపట్ల బ్రహ్మయ్య, చేవూరు సుబ్బారావు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ సలహాదురుగా చేవూరు సుబ్బారావు, జిల్లా చైర్మన్ గా రాపూరు కృష్ణయ్య, జిల్లా అధ్యక్షులుగా తిరివీధి సతీష్ చంద్ర, ప్రధాన కార్యదర్శిగా రాపూరు మురళీ, కోశాధికారిగా యల్లంపల్లి రమేష్, మహిళా అధ్యక్షురాలుగా చెంబేటి ఉష, ప్రధాన కార్యదర్శిగా ఇండ్ల రమ్య,మహిళానగరఅధ్యక్షులుగా కల్లూరు వరలక్ష్మి,ప్రధాన కార్యదర్శి గా బండి యశోదను ఎన్నుకున్నారు.

వాహన దారులు జాగ్రత్తలు పాటించాలి :ఎస్ఐ

విశాలాంధ్ర-మర్రిపాడు: రహదారి వారోత్సవాలలో భాగంగా వాహన దారులు జాతీయ రహదారులపై జాగ్రత్తలు పాటించాలని ఎస్సై విశ్వనాథ్ రెడ్డి తెలియజేశారు. వాహనాలను నడిపేటప్పుడు మద్యం సేవించి వాహనాలు నడుపరాదనీ వాహనాలకు సంబంధించిన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించా లన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రాణాలు పోగొట్టుకొని కుటుంబాలకు తీరని లోటు కల్పించవద్దని కోరారు.

క్వాలిటీ పరీక్షించిన విజిలెన్స్ అధికారులు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని కరేడు పంచాయతీలో ఈ మధ్యకాలంలో ఏర్పాటుచేసిన సైడ్ కాలువల నాణ్యత పై స్థానికుల ఫిర్యాదుతో విజిలెన్స్ అధికారి డీఈ కె.మహతి తన బృందంతో కరేడు లో నూతనంగా నిర్మించిన సైడ్ కాలువల నాణ్యతను పరిశీలించి ఆరింటి వద్ద శాంపిల్స్ స్వీకరించి వాటిని తీసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఏ ఈ అవినాష్ రెడ్డి, స్థానిక జె ఈ నాయబ్ రసూల్, సచివాలయం సిబ్బంది శివకృష్ణ, స్థానికులు పాల్గొన్నారు.

మహిళలు క్రీడల్లోనూ రాణించాలి

విశాలాంధ్ర- కోవూరు: మహిళలు విద్యతో పాటు క్రీడల్లోకూడా వారి నైపుణ్య తను వెలికి తీయాలని, అనకా పల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి ఆటలు పోటీలకు సిద్ధం కావాలని కోవూరు నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ కైలాసం శ్రీనివాసులురెడ్డి అన్నారు. శనివారం కోచింగ్ క్యాంపెయిన్‌ను పరిశీలించారు. కబాడీ కోర్ట్ ప్రారంభం చేసి పూజ కార్యక్రమాలు చేపట్టారు. మహిళల జట్టు రాష్ట్ర స్థాయిలో విజేతలుగా రానించాలన్నదే లక్ష్యం అన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి పోటీలు కొత్తూరులో నిర్వహించనున్న నేపథ్యంలో తన సహాయ సహకారాలు తప్పక ఉంటుందన్నారు. కోచ్‌లు, బాబు, ఎన్ రాజా మాట్లాడుతూ కోచింగ్ క్యాంపుకు నలు మూలల నుండి ప్లేయర్స్ వచ్చారన్నారు. తక్కువ సమయం లో క్రీడా ఏర్పాటు చేసిన, లవకుమార్, సహకారాలు అందించిన, ప్రసాద్, పెంచలయ్య, ధనుష్, లిఖిత్, నిరంజన్, సెవెన్త్ మైల్ యూత్, కొత్తూరు యూత్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ గ్రౌండ్లో 23న ఫైనల్ సెలక్షన్ లు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమం లో కెవిఎస్ఆర్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిని కలిసిన ఏపీ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వైఎస్ఆర్ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని భీమవరం లో నేటి ఉదయం మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్,రాష్ట్ర జనరల్ సెక్రటరీ బీ.జే.గాంధీ, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

ఏనుగు రమణారెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం

ఏపీ ఎన్‌జీవోస్ జిల్లా నాయకుల ఉద్ఘాటన

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: ఏపీ జిఈఏ జిల్లా అధ్యక్షు లు ఏనుగు రమణా రెడ్డి పత్రికా సమావేశంలో చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదం, ఉద్యోగుల సంక్షేమానికి అడ్డుపడటం అని మాట్లాడటం సిగ్గుచేటని ఏపీయన్జీ ఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గ సభ్యులు, నెల్లూరు నగర అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు పేరుపేరునా వ్యతిరేకం తెలుపుతూ వారు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిం చారు. తమ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాస రావు, కే వీ శివారెడ్డి, ఏపిజీఈఏ రాష్ట్ర అధ్యక్షులు కే రామ సూర్య నారాయణ ఇటీవల ఉద్యోగుల సమస్యలపై గవర్నర్ ని కలసి నందుకు మేము ఎక్కడా కూడా తప్పుపట్టడం లేదని మా ఏపీ యన్ జీ ఓ సంఘాన్ని మా సంఘ నాయకులను విమర్శించడాన్ని తమ నాయ కులు తప్పు పట్టరని దానికి మీరు ప్రెస్ మీట్ లు పెట్టి తమ ఏపీ యన్‌జీఓ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు ని వ్యక్తిగతంగా విమ ర్శించడం సరైన పద్ధతి కాదని, మీకు గానీ మీ రాష్ట్ర సంఘం నాయకులకు గానీ నిజంగా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సచివాలయ ఉద్యోగుల ప్రయోజనాల మీద వారికి రావలసిన ఆర్థిక పరమైన సమస్యలపైన చిత్తశుద్ధి వుంటే సమస్యల పరిష్కారం గురించి ఎందుకు సమ్మె నోటీసులు ఇవ్వలేదని ఏపీ జీఈఏ నాయకులను ప్రశ్నిస్తు న్నామన్నారు. నిజంగానే ఉద్యోగుల సమస్యలు ఉద్యోగుల ప్రయోజ నాలకోసం మీరు పోరాటం చేసేందుకు సిద్దపడితే మీరు కార్యాచరణ ఇవ్వాలని అందుకు మేము సంతోషిస్తామనీ, 72 సంవత్స రాల చరిత్ర కలిగిన ఎన్‌జీఓ సంఘంలోపలుపదవులలో ఏ పీజీఈఏ రాష్ట్ర అధ్యక్షులుసూర్యనారాయణ ఏపీ జీఈఏ నెల్లూరు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డిఅనుభవించారనీసంఘం, ప్రతిష్ట గురించి వారికి మేము చెప్పనవసరం లేదని విమర్శలు చేసేముందు సంఘ ప్రతిష్టతను సంఘ ఔన్న త్యాన్ని గుర్తు చేసుకొని మాట్లాడాలనీ వ్యక్తిగత ధూషణలు మాను కోవాలని ఇలాంటి ధూషణలు మళ్లీ పునరావృతం కాకుండా చూసు కోవాలని హితవు పలికారు. ఏపీ యన్ జీ ఓస్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి. పెంచలరావు, నాయు డు వెంకటస్వామి ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఆదివా రం నెల్లూరు దర్గామిట్టలోని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ భవనంలో ఏర్పా టు చేశారు. ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నంది మండలం ఆంజనేయ వర్మ, కోశాధికారి బండారుపల్లి. వెంకటే శ్వర్లు, ఆర్గనైజింగ్ కార్య దర్శి గాదిరాజు రామకృష్ణ, ఉపాధ్యక్షులు డి.కృష్ణం రాజు, యస్.శ్రీధర్ రావు, కృష్ణ కుమార్, సంయుక్త కార్య దర్శులు కడెం రాజేంద్రప్రసాద్, లక్కాకుల. పెంచలయ్య,నెల్లూరు నగర అధ్యక్ష కార్యదర్శులు చిలకా రామకృష్ణారెడ్డి, దేగల మార్కం దేయులు, అసోసి యేట్ అధ్యక్షులు స్వర్ణలత, సంయుక్త కార్యదర్శి షేక్. షంషుద్దీన్, డీఈసీ మెంబర్లు యం.చెంచయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మధుసూదన పాల్గొన్నారు.

సచివాలయల కన్వీనర్లు ఎన్నిక

విశాలాంధ్ర-రాపూరు: తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు వెంకటగిరి నియోజక వర్గ వైసిపి ఇంచార్జి సమన్వయ కర్త నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి ఆదేశా లతో సచివాలయ లలో కన్వీనర్లును ఎన్నుకున్నారు. రాపూరు మండ లం రాపూరు టౌన్ బిట్-1సచివాలయ కన్వీనర్లుగా మాదమా ల పిచ్చి రెడ్డి, సయ్యద్ అరీఫా, దమాయి రమణయ్య ఎన్నుకున్నారు.

చేపల కోసం వల వేస్తే.. చిక్కిందో కొండ చిలువ

విశాలాంధ్ర -మనుబో లు: మనుబోలు మండల పరిధిలోని చెర్లో పల్లి సమీపంలో గల కండలేరు వాగులో గిరిజనులు శనివారం రాత్రి చేపల కోసం వలలో వేయగా ఉద యం జాలర్లు వచ్చి చూసేసరికి దానిలో కొండచిలువ చిక్కుకొని మృతి చెందిదని తెలిపారు.ఈ మధ్య కాలంలో కొండ చిలువలు సంచారం చేయ టంతో స్థానికులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు.

పిఎల్‌రావు మాతృమూర్తికి నివాళులు అర్పించిన చేజర్ల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: టీడీపీ బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ పి ఎల్ రావు మాతృమూర్తి రామ సుబ్బమ్మ మృతి చెందారు. మైపాడు లోని వారి నివాసంలో, టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, ఆమె మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి పి ఎల్‌రావును వారి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తూ, ఆమె మృతికి సంతాపం తెలియచేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ చేస్తున్నానన్నారు. అయనతో టిడిపి నాయకులు కె పెంచల నాయుడు, అర్‌కేటి రాజ, పనబాక భులక్ష్మి, దర్శి హరికృష్ణ, ఎస్‌కే రసూల్, సోమా గోపాల్ నివాళు లర్పించారు.

టీడీపీ మండల విస్తృత స్థాయి ఎస్సీ సెల్ వర్క్ షాపు సమావేశం

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు లో మద్దుల మడుగు అతిథి గృహంలో రాపూరు మండలం లోని 21 పంచాయతీ లలోని ఎస్సీ లతో టిడిపి దళిత వర్క్ షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు గా వెంకటగిరి నియో జక వర్గ టిడిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే కురు గొండ్ల రామకృష్ణ , మాజీ మంత్రి పరసారత్నం , రాపూ రు మండల పరిశీలకులు ఏలేశ్వరం, రామచంద్ర నాయుడు, రాపూరు మండల అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, తిరుపతి పార్లమెంటు ఉపాధ్య క్షులు కొండ్లపూడి రాఘవ రెడ్డి, తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి నువ్వుల శివరామ కృష్ణ, రాపూరు మండల మహిళా అధ్యక్షురాలు చిలుకూరు రమణమ్మ పాల్గొన్నారు. ఈ కా ర్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధికారి ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, చిల్లకూరు ఎస్‌సి మహిళలకు కురుగొండ్ల రామకృష్ణ చేతుల మీదుగా శాలువా కప్పి సన్మానించారు. ఈ సమావేశంలో వెంక టగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్య క్షులు బోయిన రమేష్ బాబు, , రాపూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలక చర్ల వేమయ్య, గ్రామ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్పందన వేదికను సద్వినియోగం చేసుకోండి:కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమిషనర్ హరిత ఆకాంక్షించారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగే స్పందన వేదికలో సమస్యల పరిష్కారం కోసం 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమంలో భాగంగా ఉదయం 9.30 నుంచి 10.30 వరకు 0861-2355678 నెంబరుకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని, అనంతరం కార్యా లయంలో కమిషనర్‌ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.

ఫిబ్రవరిలో రాపూరుమ్మ గుడి ప్రారంభం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని రాపూరమ్మ గ్రామదేవత రాపూరమ్మ గుడి మరమ్మతులు నిర్వహించడం అన్ని హంగు లతో పూర్తి కావడంతో త్వరలో ప్రారంభించేందుకు ఆలయ నిర్మాణ కమిటీ ఎలుగోటి రాంమోహన్ రెడ్డి, ఎలుగోటి బాలకృష్ణ రెడ్డి, ఎలుగోటి వంశీరెడ్డి సభ్యులు ఆదివారం గ్రామ పెద్దలు బత్తిన పట్టాభి రామిరెడ్డి అధ్యక్షతన రాపూరమ్మ గుడి కుంభాభిషేకం నిర్వహించేందుకు రాపూరమ్మ గుడి దగ్గర సమావేశం నిర్వహించారు. పూజారి వావిలేటి నాగే శ్వరావు, సురేంద్రాలతో గుడి ప్రారంభంను వేదపండితు లతో నిర్ణయించి ఫిబ్రవరి 17, 18,19తేదీల్లో కుంభాభిషేకంతో గుడి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలపై చర్చించేందుకు సమావేశంలో చర్చించారు. ఈ సంద ర్భంలో కలిమిలి వాసుదేవరావు (హెల్త్) రూ. 10 వేలు ఆలయ నిర్మాణ కమిటీకి అందించారు. ఈ సమావేశంలో ఎఎంసి వైస్ చైర్మన్ గంగిశెట్టి వేంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వెంకటసుబ్బయ్య, రాపూరు గోపికృష్ణ, పార్ల పల్లి రాంమూర్తి, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

బిజెపి ఫ్లెక్సీ చింపివేతపై అగ్రహం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండల కేంద్రం లో బిజేపీ ఫ్లెక్సీ చింపివేత పై ఆగ్రహం వ్యక్తం చేసిన బిజేపీ మండల అధ్యక్షుడు ఈ సంద ర్భం గా ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వివాదాలకు దూరంగా వుండే తమను వివాదాలకు లాగితే ఎంతటి వారికైనా అదేరీతిలో సమాధానం ఉంటుందని హెచ్చరించారు. ఏదయినా ఉంటే నేరుగా ఎదుర్కోవాలేకానీ ఇటువంటి చర్యలు పిరికి పందల చర్యలు అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

రాష్ట్ర బడ్జెట్లో చేతి వృత్తిదారులకు అధిక నిధులు కేటాయించి వారి సంక్షేమానికి ఖర్చు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరం లో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం రేకులకుంట అంకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేతి వృత్తుల నుండి వృత్తుదారులను దూరం చేస్తూ కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తూ ప్రపంచీకరణ సరళీకరణ విధానాల వలన సేతువృత్తులన్నీ ధ్వంసం అవుతున్నాయని కేంద్రంలో మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పథకాన్ని రాష్ట్రీయ వికాస్ పథకం బెడ్ పాలక్ భీమా యోజన పథకాలను రద్దు చేసింది బడ్జెట్లలో నిధులు కేకటాయింపులలో కోత విధిస్తున్నారు రాష్ట్రంలో చేనేత కల్లుగీత గొర్రెల మేకల పెంపకం దారులు కమ్మరి మేదర, రజక, వడ్డెర, మచ్చ, వడ్రంగి, కంచర, స్వర్ణ, శిల్ప, శౌర, కలంకారి, పూసల బత్రాజులు, వాల్మీకి, బోయి వంటి దాదాపు కోటి 70 లక్షల మంది వివిధ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 56 రకాల చేతివృత్తదారులకు అభివృద్ధి సంక్షేమము కార్పొరేషన్లను ఏర్పాటు చేసినట్లుగా గొప్పలు చెప్పుకుంటూ నిధులు విడుదల చేయకుండా విధి విధానాలు రూపొందించకుండా కేవలం కార్పొరేషన్ లకు చైర్మన్లు డైరెక్టర్లను నియమించి వారికి రాజకీయ ఉపాధి కల్పించి వేతనాలు అల్వెన్సెస్ చెల్లిస్తూ బీసీ తరగతులను తీవ్రంగా మోసం చేసింది రాష్ట్ర బడ్జెట్లో కేకటాయించిన నిధులను కూడా చేతి వృత్తదారుల ప్రయోజనాల కల్పనకు ఉపయోగించడం లేదని తీవ్రంగా దుయ్యబట్టాడు బీసీ సబ్ ప్లాన్ కి 35 వేల కోట్ల రూపాయలు నిధులు కేకటాయించి ఆ విధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇతర ప్రయోజనాల కోసం దారి మళ్లించి బీసీలకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రతి వృత్తిదారుని కుటుంబ సంక్షేమం కోసం 25 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించాలని, ప్రతి పూర్తి దారిని కుటుంబానికి నెలకు 200 యూనిట్ల కరెంటు ఉచితంగా అందించాలని, వృత్తి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన వృత్తి దారుల కుటుంబానికి పది లక్షలు రూపాయలు ఎక్స్ గ్రేస్ యు ఇవ్వాలని, వృత్తిదారుల ఫెడరేషన్ లకు కార్పొరేషన్లకు విధులు నిర్ణయించే నిధులు కేటాయించి ఖర్చు చేయాలని, కుల గణన సర్వే చేపట్టి జనాభా ప్రాతిపదికన వృత్తిదారుల రక్షణ సంక్షేమం అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చేతి వృత్తిదారులకు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన నిధులు వృత్తిదారుల అభివృద్ధికి సంక్షేమానికి ఖర్చు చేయాలని వృత్తిదారులకు సామాజిక రక్షణ చట్టం తీసుకురావాలని సబ్సిడీలతో కూడిన రుణాలు మంజూరు చేయాలని తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ చేత వృత్తి దారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో30 తేదీ న విజయవాడ లో ఎం బి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియం నందు జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని చేతి వృత్తిదారులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ శ్రీనివాసులు క్షౌర వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి జె సతీష్ గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకయ్య వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు బాల వెంకటేశ్వర్లు, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు శుభ కుమార్త పాల్గొన్నారు.

శాసన మండలి వేదికగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్ సి రమణారెడ్డి

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): శాసన మండలి వేదికగా ఉపాధ్యాయ అధ్యాపక ఆచార్యుల సమస్యలపై గళమెత్తుతానని నెల్లూరు ప్రకాశం చిత్తూరు జిల్లాల ఉపాధ్యాయ నియోజక వర్గ శాసన మండలి అభ్యర్థి ఎల్. సి. రమణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరులోని ఆయన కార్యాలయంలో విలేకరులతో తన అభిప్రాయాలను పంచు కున్నా రు. తన అభ్యర్థిత్వానికి 40 ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ఇచ్చాయని ఆయన వివరిం చారు. తాను ఇండిపెండెంట్ అభ్యర్థి కావడంతో ఇంకా పలు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయని వివరించారు. తనపై ఏ పార్టీ ముద్ర లేదని పేర్కొ న్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రభుత్వ విద్యా రంగం నానాటికి దిగజారు తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, గెస్ట్ ఫ్యాకల్టీల పేరుతో రెగ్యులర్ నియామకాలు జరగడంలేదని ఆయన అన్నారు. పైగా ప్రభుత్వాలు ఉపాధ్యాయుల హక్కులు, సౌలభ్యాలను కూడా కాలరాస్తున్నాయని, ఇందుకు ఉదాహరణ సిపిఎస్ విధానం తీసుకు రావడమేనని అన్నారు. ప్రభుత్వ విధానాల వలన ప్రతి నెల జీతం కోసం ఉపాధ్యా యులు ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. పైగా ఉపాధ్యాయులపై వేధింపులు పెరిగిపోయాయని, అకారణంగా సస్పెన్షన్ వేట్లు వేయడం, పని ఒత్తిడి పెంచడం, ప్రభుత్వ వేధింపులు ఎక్కువ అయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి

సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రధానంగా సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్దరించేంతవరకు తాను పోరాడుతానని వివరించారు. పాఠశాలల విలీన ప్రక్రియపై కూడా శాసనమండలిలో గళంఎత్తుతానని వివరించారు. మెరుగైన పిఆర్సి కోసం ప్రభుత్వంతో పోరాటం చేస్తానని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాల గుర్తింపు విధానం ఇప్పటివరకు మూడేళ్లు మాత్రమే ఉందని, దానిని పది సంవత్సరాల వరకు పెంచేందుకు కృషి చేస్తానని వివరించారు. ప్రధానంగా మున్సిపల్ ఉపాధ్యాయులకు జిపిఎఫ్ సౌకర్యం లేదని, వారికి జిపిఎఫ్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వంతో పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధ్యాపకులకు, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ అధ్యాపకులకు కూడా పలు సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. శాసనమండలి ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఉపాధ్యాయులు అధ్యాపకులు ఆచార్యులకు విజ్ఞప్తి చేశారు.

బ్రెయిన్ స్ట్రోక్, మూర్ఛ వ్యాధిగ్రస్తులకు వరం డాక్టర్ బిందు మీనన్ ఫౌండేషన్

200 ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బ్రెయిన్ స్ట్రోక్, మూర్ఛ వ్యాధిగ్రస్తులకు వరం డాక్టర్ బిందు మీనన్ ఫౌండేషన్.. ఇప్పటి వరకు 200 ఉచిత వైద్య శిబిరాలు ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిన డాక్టర్ బిందు మీనన్ ఫౌండేషన్ మూర్ఛ, బ్రెయిన్ స్ట్రోక్, నరాలకు సంబంధించిన వ్యాధులకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ ఎంతో మంది నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపింది డాక్టర్ బిందు మీనన్న ఫౌండేషన్. 2013 ఆగస్టు 26వ తేదీ ప్రారంభమైన ఈ ఫౌండేషన్ ద్వారా ఇప్పటి వరకు 200 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. దేశంలోనే ప్రప్రథమంగా న్యూరాలజీ అండ్ వీల్స్ ద్వారా 12,000 మందికి ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు మందులను కూడా అందించారు. 352 హైపర్‌టెన్షన్, 129 డయాబెటిస్, 138 స్ట్రోక్ తోపాటూ 105 మూర్ఛ కేసులను కనుగొన్నామని నిర్వాహకులు తెలిపారు. 210 అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, 35 వేల మంది ప్రజలకు మూర్ఛ, బ్రెయిన్ స్ట్రోక్, తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇప్పటి వరకు దాదాపు 200 క్యాంపులను నిర్వహించినట్లు తెలిపారు. అందులో 110 మంత్లీ ఫౌండేషన్ క్యాంపులు, 40 న్యూరాలజి క్యాంపులతో పాటూ,50 కిపైగా ప్రగతి చారిటీ క్యాంపులను నిర్వహించారు. న్యూరాలజీ ఆన్ వీల్స్ ద్వారా గ్రామాలను సందర్శిస్తూ అక్కడ మూర్ఛ, బ్రెయిన్ స్ట్రోక్ వంటి వాటి వ్యాధులపై అవగాహన కల్పిస్తూ,అవసరమైన వారికి వైద్య సేవలు అందిస్తూ డాక్టర్ బిందు మీనన్, ఎంతో మందిని అనారోగ్యాల భారి నుంచి కాపాడుతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బిందు మీనన్ ఫౌండేషన్ సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. ఇప్పటి వరకు ఉచిత వైద్య శిబిరాల ద్వారా ఎంతో మందికి సేవలు అందించామని, భవిష్యత్తులోనూదీనిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.